# జెన్ జీరో ఇంక్



## – నిర్మలాదిత్య

### నాంది

*(లక్ష్మి సైబర్ సెక్యూరిటీ రంగంలో పనిచేస్తూ, ప్రపంచంలోని ఆర్థిక నేరాలు, అవి చేస్తున్న ప్రముఖ రాజకీయ నాయకుల, వ్యాపార వేత్తల పేర్లు 'పనామా పేపర్స్' ద్వారా బయట పెట్టింది ("క్షీర సాగర మథనం" కౌముది జనవరి 2023 నుంచి జనవరి 2024 వరకు వచ్చిన సీరియల్ నవల).*

అటు తరువాత -

లక్ష్మి తండ్రి విశ్వం అనుకున్నట్లే, ఈ నేరాలు చేసిన వ్యక్తుల పేర్లు తెలిసిన తరువాత కూడా, ఎక్కడో ఒక ఐస్ లాండ్ ప్రధాని శిక్షించ బడడం తప్పితే, మిగిలిన వారందరూ బాగానే ఉన్నారు.

భారత దేశంలో ఉన్న పారిశ్రామిక వేత్త పి.ఎల్. (పనామా పేపర్లలో పేర్కొన బడిన నేరస్థుడు) ప్రభుత్వం సహాయం తో మరిన్ని పరిశ్రమలు నెలకొల్పి ప్రపంచంలోని, బిల్ గేట్స్, ఎలన్ మస్క్ ల బిలియనీర్ల లిస్ట్ లో చేరి పోయాడు.

పి.ఎల్. కొడుకు అరసు(పనామా పేపర్లలో పేర్కొన బడిన నేరస్థుడు)తండ్రి అడుగుజాడల లో నడుస్తూనే ఉన్నాడు.

సిద్ధార్థ(పనామా పేపర్లలో పేర్కొన బడిన నేరస్థుడు) పి.ఎల్ ఆర్థిక పెట్టు బడితో, తన కల్ట్ సినీ ఫ్యాన్స్ అండదండలతో భారత ప్రధాని పదవికి అతి చెరువులో ఉన్నాడు.

వినోద్ ప్రభుత్వ రంగంలో పని చేస్తూ, పి.ఎల్. లాంటి నేరస్తులను కేరీర్ మొత్తం పట్టుకోవాలని ప్రయత్నించి, విఫలమై రిటైర్ అయ్యి పోయాడు.

పి. ఎల్. స్నేహితుడు పీర్ క్యాన్సర్ తో చనిపోయాడు.

పీర్ కొడుకు డాక్టర్ సలీం తండ్రి క్యాన్సర్ కు కారణం పి.ఎల్ కంపెనీలు చేసిన కాలుష్యం అని తెలిసినా, పి. ఎల్. కట్టిన కొత్త పెద్ద హాస్పిటల్ కు డైరెక్టర్ కావడంతో, హామ్లెట్ మనస్తత్వం తో పని చేస్తూనే ఉన్నాడు.

పీర్ కూతురు ఆయషా, అరసు తో కలసి చదువుతున్నప్పుడు ప్రేమలో పడి, మనస్పర్థల వల్ల బ్రేక్ అప్ అయ్యి, ఆ అనుభవం నుండి కోలుకొని లక్ష్మి కంపెనీకి పని చేస్తున్నది. అరసు ఎప్పుడో ఒక సారి మనసు మార్చుకొని తిరిగి అమెరికాకి తన దగ్గర వస్తాడని ఆశ. అది ఒక గొంతెమ్మ కోరిక అని తనకి తెలుసు.

లక్ష్మి మియామీ నుండి తన కంపెనీ టాంప బే లోని వెస్లీ ఛాపెల్ అనే సబర్బ్ కు మారింది. ఫ్లోరిడా రాష్ట్రంలో పూర్తిగా దక్షిణంలో ఉన్న మియామీ కంటే రాష్ట్రం మధ్యలో ఉన్న టంపా బే తన బిజినెస్ కు మంచిదని పించింది. తూర్పున ఓర్లాండో ఒక గంట ప్రయాణం, ఉత్తరం గెయిన్స్ విల్, రాష్ట్ర రాజధాని టాళ్ళహస్సీ, జాక్సన్ విల్, దక్షిణాన నేపుల్స్, మియామీ అన్నీ కారులో కొన్ని గంటల ప్రయాణాలే. పొద్దున్న పోయి పని చూసుకొని సాయంత్రానికి వచ్చేయ వచ్చు.

అలానే తండ్రి నివసిస్తున్న టార్పాన్ స్ప్రింగ్స్, బీచ్ టౌన్ లు క్లియర్ వాటర్, సెయింట్ పీటర్స్ బర్గ్, సరసోట అన్నీ లక్ష్మి ఉంటున్న వెస్లీ ఛాపెల్ కు ఒక గంట లోపు దూరంలోనే ఉన్నాయి. ఇవన్నీ టాంప బే సబర్బ్ లు.

లక్ష్మి తను టాంప బే మారడంతో కొత్త కంపెనీ జెన్ జీరో ఇంక్ పెట్టింది. ఆయషా, లక్ష్మి లకు కొత్త పనులు, ప్రాజెక్టులు వస్తూనే ఉన్నాయి. చేసిన ప్రతీ పని గొప్పగా చేయడం వల్ల కంపెనీకి పేరు రావడంతో బాటు మరింత ఛాలెంజింగ్ పనులు వస్తున్నాయి.

జెన్ జీరో ఇంక్ పనిచేసే ప్రాజెక్ట్ లు సామాన్యులకు అంతుబట్టని రహస్య ప్రపంచంలోనే ... )

*లక్ష్మి సైబర్ సెక్యూరిటీ రంగంలో పనిచేస్తూ, ప్రపంచంలోని ఆర్థిక నేరాలు, అవి చేస్తున్న ప్రముఖ రాజకీయ నాయకుల, వ్యాపార వేత్తల పేర్లు 'పనామా పేపర్స్' ద్వారా బయట పెట్టింది ("క్షీర సాగర మధనం" కౌముది జనవరి 2023 నుంచి జనవరి 2024 వరకు వచ్చిన సీరియల్ నవల).*

అటు తరువాత -

లక్ష్మి తండ్రి విశ్వం అనుకున్నట్లే, ఈ నేరాలు చేసిన వ్యక్తుల పేర్లు తెలిసిన తరువాత కూడా, ఎక్కడో ఒక ఐస్ లాండ్ ప్రధాని శిక్షించ బడడం తప్పితే, మిగిలిన వారందరూ బాగానే ఉన్నారు.

భారత దేశంలో ఉన్న పారిశ్రామిక వేత్త పి.ఎల్. (పనామా పేపర్లలో పేర్కొన బడిన నేరస్థుడు) ప్రభుత్వం సహాయం తో మరిన్ని పరిశ్రమలు నెలకొల్పి ప్రపంచంలోని, బిల్ గేట్స్, ఎలన్ మస్క్ ల బిలియనీర్ల లిస్ట్ లో చేరి పోయాడు.

పి.ఎల్. కొడుకు అరసు(పనామా పేపర్లలో పేర్కొన బడిన నేరస్థుడు)తండ్రి అడుగుజాడల లో నడుస్తూనే ఉన్నాడు.

సిద్దార్థ్(పనామా పేపర్లలో పేర్కొన బడిన నేరస్థుడు) పి.ఎల్ ఆర్థిక పెట్టు బడితో, తన కల్ట్ సినీ ఫ్యాన్స్ అండదండలతో భారత ప్రధాని పదవికి అతి చెరువులో ఉన్నాడు.

వినోద్ ప్రభుత్వ రంగంలో పని చేస్తూ, పి.ఎల్. లాంటి నేరస్తులను కేరీర్ మొత్తం పట్టుకోవాలని ప్రయత్నించి, విఫలమై రిటైర్ అయ్యి పోయాడు.

పి. ఎల్. స్నేహితుడు పీర్ క్యాన్సర్ తో చనిపోయాడు.

పీర్ కొడుకు డాక్టర్ సలీం తండ్రి క్యాన్సర్ కు కారణం పి.ఎల్ కంపెనీలు చేసిన కాలుష్యం అని తెలిసినా, పి. ఎల్. కట్టిన కొత్త పెద్ద హాస్పిటల్ కు డైరెక్టర్ కావడంతో, హామ్లెట్ మనస్తత్వం తో పని చేస్తూనే ఉన్నాడు.

పీర్ కూతురు ఆయషా, అరసు తో కలసి చదువుతున్నప్పుడు ప్రేమలో పడి, మనస్పర్థల వల్ల బ్రేక్ అప్ అయ్యి, ఆ అనుభవం నుండి కోలుకొని లక్ష్మి కంపెనీకి పని చేస్తున్నది. అరసు ఎప్పుడో ఒక సారి మనసు మార్చుకొని తిరిగి అమెరికాకి తన దగ్గర వస్తాడని ఆశ. అది ఒక గొంతెమ్మ కోరిక అని తనకి తెలుసు.

లక్ష్మి మియామీ నుండి తన కంపెనీ టాంప బే లోని వెస్లీ ఛాపెల్ అనే సబర్బ్ కు మారింది. ఫ్లోరిడా రాష్ట్రంలో పూర్తిగా దక్షిణంలో ఉన్న మియామీ కంటే రాష్ట్రం మధ్యలో ఉన్న టంపా బే తన బిజినెస్ కు మంచిదని పించింది. తూర్పున ఓర్లాండో ఒక గంట ప్రయాణం, ఉత్తరం గెయిన్స్ విల్, రాష్ట్ర రాజధాని టాళ్ళహస్సీ, జాక్సన్ విల్, దక్షిణాన నేపుల్స్, మియామీ అన్నీ కారులో కొన్ని గంటల ప్రయాణాలే. పొద్దున్న పోయి పని చూసుకొని సాయంత్రానికి వచ్చేయ వచ్చు.

అలానే తండ్రి నివసిస్తున్న టార్పాన్ స్ప్రింగ్స్, బీచ్ టౌన్ లు క్లియర్ వాటర్, సెయింట్ పీటర్స్ బర్గ్, సరసోట అన్నీ లక్ష్మి ఉంటున్న వెస్లీ ఛాపెల్ కు ఒక గంట లోపు దూరంలోనే ఉన్నాయి. ఇవన్నీ టాంప బే సబర్బ్ లు.

లక్ష్మి తను టాంప బే మారడంతో కొత్త కంపెనీ జెన్ జీరో ఇంక్ పెట్టింది. ఆయషా, లక్ష్మి లకు కొత్త పనులు, ప్రాజెక్టులు వస్తూనే ఉన్నాయి. చేసిన ప్రతీ పని గొప్పగా చేయడం వల్ల కంపెనీ కి పేరు రావడంతో బాటు మరింత ఛాలెంజింగ్ పనులు వస్తున్నాయి. లక్ష్మి బాయ్ ఫ్రెండ్ లారెన్స్ ఎఫ్.బి.ఐ కి పనిచేస్తున్నాడు.

జెన్ జీరో ఇంక్ పనిచేసే ప్రాజెక్ట్ లు సామాన్యులకు అంతుబట్టని రహస్య ప్రపంచంలోనే ... )

## లోగుట్టు పెరుమాళ్ళకు ఎరుక

(మొదలు)

ఆయషా లక్ష్మి తనకు కాపీ చేసిన ఉత్తరం చదివింది. ఆ ఉత్తరం మిట్టల్ గ్రూప్ వాళ్ళ ప్రోజెక్ట్ పని చేయడానికి ఒప్పుకుంటూ లక్ష్మి పంపినది.

ప్రాజెక్టు ఒప్పుకొని సంతకం పెట్టడం సులభమే. కానీ దాని ప్రకారం క్లయింట్ కు పని పూర్తి చేసి పెట్టడం ప్రతీ సారి పెద్ద పరీక్షనే. ఆ పరీక్షలో నెగ్గడం ఒకటే మార్గం. అలా ప్రతీ ప్రాజెక్టు మీద చిత్త శుద్ధి గా పని చేసి నెగ్గటం వల్లే లక్ష్మి నడుపుతున్న జెన్ జీరో ఇంక్ మార్కెట్ లో నిలదొక్కుకోగలిగింది.

మిట్టల్ గ్రూప్ ప్రాజెక్టు పని మీద వెంటనే ఇండియా పోవలసిన అవసరం ఉంది. కనీసం ఒక రెండు వారాలైనా అక్కడుండాలి. అందుకే లక్ష్మి తనకు ఈ ఉత్తరం కాపీ చేసి ఉండాలి. ఇంతలోనే కొత్త ప్రాజెక్టు కాంట్రాక్ట్ సంతకం చేసిన దానికి సెలబ్రేట్ చేసుకోవాలి అని లక్ష్మి ఆ రోజు లంచ్ తనే పెడతానని ప్రతీ వారి డెస్క్ కు వచ్చి చెప్పింది. ఆరుగురు మాత్రమే పని చేస్తున్న చిన్న టీం కాబట్టి, తనకు పని చేసే వారందరికీ, ఏమి ఇష్టమో తెలుసు. అవన్నీ ఆర్డర్ చేసి దానితో పాటు ఒక కేకు కూడా ఆర్డర్ చేసింది లక్ష్మి . ఆయషాతో తో బాటు ఇది వరకు పని చేస్తున్న ఇద్దరు ఇంటర్న లు, గ్రాడ్యుయేషన్ తరువాత లక్ష్మి కంపెనీ ఉద్యోగులైపోయారు. మరో ఇద్దరు ఇంటర్న లు గా చేరారు.

కబుర్లతో లంచ్ ఆనందంగా గడిచిపోయింది. కొత్తగా చేరిన ఇంటర్న లతో కేకు కోయించి అందరికీ పంచింది లక్ష్మి .

లంచ్ తరువాత, "ఆయషా నా గదిలోకి రా," అని పిలిచింది లక్ష్మి .

"ఏంటి చాలా ఖుషీ గా ఉన్నావు లక్ష్మి . కొత్త ప్రాజెక్టు తో బాటు మరేమైనా గుడ్ న్యూస్ ఉందా?" లక్ష్మి గదిలో ఉన్న సోఫాలో కూర్చుంటూ, చిలిపిగా అడిగింది ఆయషా. లారెన్స్ ఇప్పుడో రేపో లక్ష్మి కి ప్రపోజ్ చేస్తాడని ఆయషా అంచన.

"గుడ్ న్యూస్ ఏముంటుంది? చెప్తే నువ్వు చెప్పాలి కానీ," అంతే నర్మగర్భంగా నవ్వింది లక్ష్మి , గతుకుల మీద వేగంగా నడుస్తున్న అయషా, అరసుల ప్రేమను గుర్తుకు తెచ్చుకొని.

"లారెన్స్ తో థాంక్స్ గివింగ్ కు వాళ్ళ అమ్మ, నాన్నలను కలిసావు కదా. ఎలా జరిగిందా ట్రిప్. లారెన్స్ ఎప్పుడు రింగ్ ఇస్తున్నాడు?"

"థాంక్స్ గివింగ్ ట్రిప్ బాగానే జరిగింది. లారెన్స్ పేరెంట్స్, సో స్వీట్. ఇక రింగ్ అంటావా, దానికోసం వేచి ఉండాల్సిందే కదా. కానీ త్వరలోనే ఇస్తాడనుకుంటా. మరీ ఆలస్యం చేస్తే తనకే ముప్పని ఒక చిన్న హింట్ ఇచ్చానులే. మరి నీ సంగతేమిటి?," నవ్వింది లక్ష్మి .

"గ్రేట్. మీ కాబోయే ఎంగేజ్మెంట్ కు ముందే అభినందనలు. ఇక నా సంగతంటావా? అరసు అక్కడ ఇండియాలో, నేను ఇక్కడ. అప్పటికి థ్యాంక్స్ గివింగ్ కు తనే న్యూ యార్క్ వచ్చాడు. ఇద్దరం కలిశాం. కానీ ఈ రిమోట్ డేటింగ్ లతో ముందుకు పోవడం కష్టం."

"అందుకే నిన్ను పిలిచాను. ఈ కొత్త మిట్టల్ ప్రోజెక్ట్ కోసం ఇండియాలో కనీసం రెండు వారాలు పని చేయాలి. ఆ సమయం పొడిగించ వచ్చు కూడా. నువ్వున్నావన్న ధైర్యం తోనే, ఆ ప్రోజెక్ట్ కు ఒప్పుకున్నాను."

"అరసు కోసం కాక పోయినా, మా అమ్మ కోసమైనా ఇండియాలో ఉండి పనిచేయగలిగే ప్రోజెక్ట్ లు నాకు ప్రస్తుతం ఇష్టమే. ఎప్పుడెల్లాలి?"

"కాంట్రాక్టు ప్రొద్దున్నే సంతకం పెట్టాను. ఎంత త్వరగా అయితే అంత మంచిది. నీవు చేస్తున్న పనులు ఏవైనా పెండింగ్ లో ఉంటే, అవి మిగతా వారికి అప్పజెప్పి, మొత్తం సమయం ఈ కొత్త ప్రాజెక్టు మీదే పెట్టు. ప్రాజెక్టు వివరాలు పంపిస్తాను. అలానే ఇండియాకి టికెట్ కొనేటప్పుడు ఓపెన్ టికెట్ కొను. నువ్వు తిరిగి రావడం నీ పని బట్టి ఉంటుంది."

"ప్రాజెక్టు వివరాలు చదివాను. మిట్టల్ గ్రూప్ కంపెనీ షేర్లు ఎ.డి.ఆర్ లు గా అమెరికా స్టాక్ ఎక్సేంజ్ లలో లిస్ట్ అయ్యాయి. క్వార్టర్లీ రిపోర్ట్ రాక ముందే, ఆ కంపెనీ భారత దేశంలో చేపట్టిన విమానాశ్రయం ప్రోజెక్ట్ లో ఆలస్యాల వల్ల పెద్ద నష్టం జరిగడం తెలిసి నట్లు, మంగా హెడ్జ్ కంపెనీ, స్టాక్ మార్కెట్ లో మిట్టల్ కంపెనీ స్టాక్ లను పెద్ద ఎత్తున షార్ట్ చేసింది. దీని వల్ల రిపోర్ట్ విడుదలైన తరువాత మిట్టల్ గ్రూపు ఎ.డి.ఆర్. ల విలువ పడిపోవడంతో, మంగా హెడ్జ్ కంపెనీ కి విపరీతమైన లాభాలు వచ్చాయి. మంగా హెడ్జ్ కంపెనీ ఇది వరకు కూడా ఇతర కంపెనీల పై ఇలానే లాభాలు సంపాదించి, న్యూ యార్క్ లోని ఆర్థిక మార్కెట్ లలో మంచి పేరు సంపాదించుకుంది. మార్కెట్ లో, ఈ మంగా కంపెనీ అనలిస్ట్ లు మంచి రిసెర్చ్ చేసి ఇలా పెద్ద ఎత్తున డబ్బు సంపాదిస్తున్నారని, వినికిడి. మరి ఇప్పుడు మిట్టల్ గ్రూప్ ఈ మంగా హెడ్జ్ కంపెనీని ఎందుకు అనుమానిస్తున్నారు?"

"మిట్టల్ కాగితం మీద పెట్టని విషయం ఒకటి నాతో చెప్పారు. మంగా కంపెనీ కి మిట్టల్ గ్రూప్ భారత దేశంలో చేస్తున్న విమానాశ్రయం ప్రోజెక్ట్ వివరాలు తెలిసే అవకాశం లేదు. అలా తెలిసిందంటే, ఇండియాలోనే ఏదో గల్లంతు అయ్యి ఉండాలి. అందుకే ఇండియా లో తమ కంపెనీ లను ఒక సారి ఇన్వెస్టిగేట్ చేసి మన రిపోర్ట్ ఇవ్వమన్నారు. మిట్టల్ గ్రూప్ వాళ్ళ అనుమానం నిజమైతే, మంగా హెడ్జ్ కంపెనీ ఇప్పటికే ఎస్.ఈ.సి వాళ్ళలో కూడా అనుమానం రేకెత్తి ఉండవచ్చు. అందుకే నువ్వు ఇండియాకు వెళ్లి అక్కడ మిట్టల్ గ్రూప్ కంపెనీ పనులు పరిశీలించి నీ రిపోర్ట్ ఇవ్వు. దానిని బట్టి కావలిస్తే లారెన్స్ సహాయం తీసుకొని ఎస్.ఈ.సి ని కూడా మనం కలువ వచ్చు."

"అంటే మిట్టల్ గ్రూప్, భారత దేశంలో ఎవరో తమ కంపెనీ లో పని చేసే వారే, మంగా హెడ్జ్ ఫండ్స్ కి తమ విమానాశ్రయం ప్రోజెక్ట్ వివరాలు, దానికి సంబంధించిన ఆర్థిక అకౌంట్ల వివరాలు అందజేసారని అనుమానిస్తున్నారు లాగా ఉంది. అంటే మంగా హెడ్జ్ ఫండ్ ఇన్సైడర్ ట్రేడింగ్ చేస్తున్నట్లు అనుమానించడ మే కదా? అదో పెద్ద సీరియస్ ఆరోపణ. నిజమైతే మంగా కంపెనీ మూత బడడం తో బాటు దానిని నడుపుతున్న వారు కూడా జైలు పాలవ్వుతారు. "

"అవును. అందుకే రహస్యంగా ఈ ఇన్వెస్టిగేషన్ చేయాలని ఈ పని మనకిచ్చారు. మంగా కంపెనీని మొదలు పెట్టి, నడిపేది ఈ దేశం వలస వచ్చి ఇక్కడ స్థిర పడిన సింగపూర్ దేశస్తుడు. వాళ్ళ పూర్వీకులు మీ తమిళ నాడు నుంచి కొన్ని వందల ఏండ్ల క్రితం మలేసియా, సింగపూర్ పోయిన వారు లాగా ఉంది."

"అవును మంగా హెడ్జ్ కంపెనీ మీద, దానిని నడుపుతున్న రాజా మీద ఈ మధ్యనే బిజినెస్ పత్రికలో చదివాను. అందులో మంగా హెడ్జ్ కంపెనీ గురించి, రాజా గురించి అన్నీ గొప్పగానే వ్రాసారు."

"అది నిజమై ఉండ వచ్చు కూడా. అందుకే నువ్వు ఇండియా వెళ్లి నీ రిపోర్ట్ ఇస్తే అటో, ఇటో ఇట్టే తెలిసిపోతుంది."

లక్షి టేబిల్ పై ఆయషా పెట్టిన ఫోన్ వైబ్రేట్ అయ్యింది. ఇద్దరి చూపులు ఫోన్ పై పడ్డాయి. అరసు నుంచి కాల్. ఆయషా ముఖంలోని మార్పులు, లక్షి మనస్సులోని ప్రశ్నలకు జవాబులు తెలిపాయి.

"అలానే చేస్తాను. అరసు పిలుస్తున్నట్లుంది. తనకు అర్ధ రాత్రి అయ్యి ఉంటుంది, ఇంకా నిద్ర పోలేదు," అని నొచ్చుకుంటూ, కొద్దిగా ఎర్ర బడ్డ బుగ్గలతో, ఆయషా టేబిల్ పైనున్న తన మొబైల్ ఫోన్ తీసుకొని లక్షి రూం బయట పడింది.

ఆయషా అమ్మ జుబేదా, అన్న సలీం కు ఫోన్ చేసింది, ఇండియా కు పని మీద వస్తున్నట్లు. ఇద్దరు తెగ సంతోష పడిపోయారు. సలీం చెన్నై ఎయిర్పోర్ట్ లో వచ్చి పిక్ అప్ చేసుకుంటానని, ఫ్లైట్ వివరాలు అన్నీ పంపమన్నాడు.

ముంబై మీదుగా, చెన్నై ఫ్లైట్ దొరికింది. ముంబై లో ఎయిర్పోర్ట్ లు మారడం చీకాకని పించినా, అమెరికా నుంచి ముంబై కి డైరెక్ట్ ఫ్లైట్. సమయం కలిసి వస్తుందని ఆ ఫ్లైట్ తీసుకుంది. అరసు కు తను వస్తున్నట్లు చెప్పలేదు. అదో సర్ప్రైజ్ గా ఉంచుదామనుకున్నది.

దాదాపు 16 గంటలు తీసుకుంది ఫ్లైట్, ముంబై చేరడానికి. నిద్ర, ఫ్లైట్ ఎంటర్టైన్మెంట్, భోజనాల తో సమయం రొటీన్ గా గడిచిపోయింది. ఆయషా మధ్యలో తను ఇండియాలో చేయబోయే పనులు మరో సారి పరిశీలించి తన ప్రణాళికలో చిన్న, చిన్న మార్పులు చేసింది.

ముంబైలోనే ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ పనులు అయ్యిపోయాయి. ఇక తన బ్యాగేజ్ ట్రాలీ మీద పెట్టుకొని, ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ నుండి డొమెస్టిక్ టెర్మినల్ పోవడానికి తన లాంటి మిగతా ప్రయాణికులతో బాటు ఎయిర్పోర్ట్ షటిల్ వైపు అడుగులు వేసింది.

ఎదురుగా అరసు కనిపించాడు. తను ఆశ్చర్యం నుండి తేరుకొనే లోపు, అరసునే వడి వడి గా అడుగులు వేసుకుంటూ, ఆయషా ను చేరి హగ్ చేసుకున్నాడు. అరసు ముఖంలో ఆనందం, ఆయషా కు తాము గతంలో గడిపిన దినాలు గుర్తుకు తెప్పించి, గుండెలో ఎక్కడో ఒక చిన్న తీపి బాధ కలిగించింది. అరసు ఆనందం తనకు పాకడంలో అట్టే సమయము పట్టలేదు.

"అరసు, ఎంటీ సర్ప్రైజ్. అదీ ఇంత అర్ధ రాత్రి కలుస్తున్నావు. ముంబై లో బిజినెస్ ట్రిప్ మీద వచ్చావా? లేక ఏదో ఫారిన్ ట్రిప్ కి పోబోతున్నావా?"

"లేదు నిన్ను కలవడాని కే వచ్చాను ఆయషా"

"నేను నిన్ను సర్ప్రైజ్ చేద్దామనుకున్నాను. నువ్వు ఇలా కలవడం ఏమీ బాగా లేదు. అయినా నేను వస్తున్నట్లు నీకు ఎవరు చెప్పారు?" ముద్దుగా నొచ్చుకుంది ఆయషా.

"జుబేదా ఆంటీ ని కలిసాను. తను చెప్పింది, నువ్వు వస్తున్నట్లు."

సలీం కు తను వచ్చే విషయం గోప్యంగా ఉంచ మని అరసుకు చెప్పొదని, చెప్పింది. కానీ, అమ్మ అరసుతో కలుస్తుందని అనుకోలేదు. ప్రస్తుతం జుబేదా ఎక్కువ పడక లోనే గడుపుతున్నది. ఒంట్లో బాగాలేక, హాస్పిటల్ పోవడం కూడా ఎక్కువైయ్యింది. అరసు జుబేదాను ఎక్కడైనా హాస్పిటల్ లో కలిసాడా?

ఆయషా ఆలోచనలు అరికడుతూ, అరసు తో వచ్చిన బాడీ గార్డ్ లలో ఒకరు ఆయషా దగ్గర ట్రాలీ తీసుకుని ముందుకు పోబోయాడు.

“ఎక్కుడికి? నేను షటిల్ పట్టుకొని డొమెస్టిక్ టెర్మినల్ దగ్గరికి పోవాలి. ఇంకో రెండు గంటలలో చెన్నై ఫ్లైట్ ఉంది,” అంది ఆయషా.

“నిన్ను డ్రాప్ చేస్తాను, నా కారు ఉంది కదా,” అంటూ అరసు, ఆయషా చేతిని అలానే విడువకుండా పట్టుకొని, టెర్మినల్ బయటకు దారి తీసాడు. ఆయషా కు మళ్ళీ తను, అరసు చదువుతున్నప్పుడు చెట్టా పట్టా చేతులు వేసుకుని తిరిగిన, గడిపిన క్షణాలు గుర్తుకు వచ్చాయి.

ఆయషా అరసు కబుర్లు వింటూ, కారు ఎక్కడ పోయిందో చూసుకోలేదు. కారు ఆగిన తరువాత చూస్తే, తను అనుకున్న డొమెస్టిక్ టెర్మినల్ కనిపించలేదు. ఎయిర్పోర్ట్ లోపల నేరుగా ఒక ఎగ్జిక్యూటివ్ జెట్ దగ్గరవచ్చి నిలబడింది అరసు కారు.

“ నీతో సమయం గడపడానికి---,” అంటూ అర్థోక్తి లో ఆపేశాడు అరసు.

చెన్నై చేరి ఉంటే సలీం ఎయిర్పోర్ట్ కు వచ్చి ఇంటికి తీసుకెళ్ళి ఉండేవాడు. ముంబై నుంచి చెన్నై కి రెండు గంటల ప్రయాణం. సలీం అరసు స్నేహితుడే కాబట్టి, తనతో చెప్పిన తరువాతే అరసు ఈ పని చేసి ఉండాలి. అయషా మనస్సు అప్పటికే అరసు వైపు మారుతుండటం వల్ల అతడు చేసిన పనికి ముచ్చట పడకుండా ఉండలేక పోయింది.

అరసు వాళ్ళ కంపెనీదే ఆ జెట్. ప్రయాణం చేస్తున్నంత సేపు తాము అమెరికా లో కాలేజి విద్యార్థులు గా తిరిగిన రోజులు గుర్తుకు వచ్చాయి ఆయషా కు. అరసు లో మార్పులు కనిపిస్తున్నాయి. మళ్ళీ తను ప్రేమలో పడ్డ అరసు కనిపించాడు. అతడు, తనకు నచ్చేటట్లు వ్యక్తిగతంగా, వ్యాపారం లోనూ ప్రవర్తిస్తానన్న మాట నమ్మ బుద్దేసింది, ఆయషా కు

"ఎన్ని రోజులుంటున్నావు. అమ్మను చూడ డానికి వచ్చావా?" అడిగాడు అరసు.

"కనీసం రెండు వారాలు. పని మీద వచ్చాను. రిటర్న్ టికెట్ బుక్ చేయ లేదు. పనిని బట్టి పొడిగించాల్సి వస్తుందేమో. అమ్మను ను కూడా చూడ గలగడం బోనస్. ఈ మధ్య తన ఆరోగ్యం అంత బాగుండటం లేదు కూడా."

"అవును, మీ అమ్మను ఇటీవల చూసాను. ఇది వరకటిల లేదు. ఇంతకు ఎంటి పని? కాన్ఫిడెన్షియల్ కాకపోతే చెప్పు."

అరసు అమ్మను చూసాడంటే ఆశ్చర్యమేసింది. అరసు అంటే అమ్మకు కూడా తెగ ఇష్టం. తాను ఇంతకు ముందు అరసు తో తిరుగుతున్నప్పుడు అమ్మ ముఖంలోని సంతోషం, బ్రేక్ అప్ అయ్యినప్పుడు అమ్మ ఇద్దరి గురించి పడిన ఆవేదన గుర్తుకు వచ్చాయి.

"నీతో చెప్పకుండా, దాచే విషయమైతే కాదు. మిట్టల్ గ్రూప్ లో ఉద్యోగస్తులు ఆ కంపెనీ ఆర్థిక ఫలితాలు ప్రెస్ తో పంచుకోక ముందే బయటకు లీక్ చేస్తున్నారని అనుమానం. ఆ అనుమానం ఎంత వరకు నిజమో ఇన్వెష్టిగేట్ చేయాలి."

"మిట్టల్ కంపెనీ షేర్ల మీద ఇన్సైడర్ ట్రేడింగ్ జరిగినట్లు అనుమానిస్తున్నట్లు ఆ కంపెనీ సీ.ఈ.ఓ. చెప్పారు. నీకేదైన అవసరం అనిపిస్తే నన్ను అడుగు. ఇక్కడ పని చేయడం మొదలైన తరువాత, నా నెట్వర్క్ బాగానే పెరిగింది."

అరసు మాటలు వింటుంటే, ఆయషా మనస్సు నిశ్చలంగా ఉండలేక పోతున్నది. అరసు కూడా అలానే ఆ అవస్థ పడుతున్నాడని అర్థం అవుతున్నది. వారిద్దరి మధ్య ఉన్న ఆకర్షణ ఏ మాత్రం తగ్గలేదని పించింది ఆయషా కు. ఇప్పటికే ఈ ముంబై, చెన్నై ఫ్లైట్ తో ఆశ్చర్య పరిచాడు. ఇంకో రెండు వారాలలో మరేం చేస్తాడో అన్న ఆలోచనలకు ఆనకట్ట వేయలేక పోయింది.

సంభాషణ ఇద్దరికీ ఇంట్రెస్ట్ ఉన్న విషయాల పై మళ్ళింది. సమయం ఇట్టే గడిచిపోయింది. చెన్నై ఎయిర్పోర్ట్ దగ్గరకు సలీం వచ్చాడు. అరసు దగ్గర వీడ్కోలు తీసుకోబోతున్నప్పుడు ఎక్కడో చిన్న వ్యధ తొలవడం మొదలెట్టింది.

పనిలో ఏమి అవసరమనిపించిన కాల్ చేయమని, మళ్ళీ కలవడానికి ఫోన్ చేస్తానని అరసు వారి దగ్గర వీడ్కోలు తీసుకున్నాడు.

"రేపే మళ్ళీ ఫోన్ చేసి నిన్ను కలుస్తాడు చూడు. నాకు అరసు సంగతి బాగా తెలుసు," నవ్వాడు సలీం ఇంటికి కారు డ్రైవ్ చేస్తూ.

“అరసు నాకు కొత్తేం కాదు. ముగ్గరం కలిసే తిరిగేవాళ్ళం కదా. నాకు మీ ఇద్దరి సంగతీ తెలుసు. అయినా, ఇదేంటి అరసు నన్ను ముంబై లో కలిసి సర్ప్రైజ్ చేద్దామన్న విషయం నాతో చెప్పలేదు?” నిష్టూరంగా అంది ఆయషా.

“నిన్ను, అరసును చూస్తున్నాను. మీ బాధ భరించలేక పోతున్నాను. ఇద్దరికీ ఒకరంటే, ఒకరికి తెగ ఇష్టం అని తెలుసు. కానీ బ్రేక్ అప్ అయ్యారు. పోయిన సారి వచ్చినప్పుడు మీరిద్దరూ మళ్ళీ దగ్గరయ్యే సూచనలున్నాయని నువ్వే అన్నావు కదా. అరసు మొన్న అమ్మ పుట్టిన రోజు కు, అల్మండ్ చాక్లెట్, కేక్ తో ప్రత్యక్షం. నువ్వొస్తున్నట్లు అమ్మనే అరసుకు చెప్పింది.”,

“అమ్మ దగ్గర ఒక్క విషయం నానదు. అయినా అరసు ఇంత బిజీ లోను సమయం తీసుకొని అమ్మను చూసి, ప్రతీ సంవత్సరం లాగే ఈ సారి కూడా అమ్మకిష్టమైన చాక్లెట్ లు తెచ్చి ఇవ్వడం ఆశ్చర్యం వేస్తున్నది. నాకు ఆ అవకాశం ఉన్నా, ఏమి పంప లేక పోయాను. అమ్మంటే గ్రాంటెడ్,” వాపోయింది ఆయషా.

చిన్నపటి నుండి అమ్మను పుట్టిన రోజున కలిసి ఆవిడకు ఏదో ఒక గిఫ్ట్ ఇవ్వడం అరసు ప్రత్యేకత నే. ఆ పని తను ఆయషా తో బ్రేక్ ఆప్ అయ్యిన, అవ్వకున్న చేసే వాడే. అమ్మకనే కాదు, అరసు ఆ పని తన సన్నిహితులందరికి చేస్తాడు.

ఆయషా మనస్సు మళ్ళీ సందిగ్ధంలో పడింది.

ఆయషాను మరుసటి రోజు మిట్టల్ గ్రూప్ కంపెనీ ఆఫీసుకు వెళ్ళ గానే, నేరుగా తనను సీ.ఈ.ఓ దగ్గరికి తీసుకొనిపోవడం ఆశ్చర్య మనిపించింది. మిట్టల్ గ్రూప్ ఫైనాన్స్ విభాగం చెన్నై లో ఉంది. ఇక్కడ ముందు పని చూసుకుని, తరువాత ముంబై హెడ్ ఆఫీస్ కి వెళ్ళి అక్కడ సీ.ఈ.ఓ ను కలుద్దామనుకుంది.

“అయషా. వెల్కమ్. మీ రాక కే ఎదురు చూస్తున్నాము. లక్ష్మి మీరు వస్తారని చెప్పింది. మా కంపెనీ వివరాలు బయటకు ఎలా పొక్కుతున్నాయో మీరు తొందరలోనే కనుక్కుంటుంటారు అని ఆశిస్తున్నాను,” అన్నాడు సీ.ఈ.ఓ.

“థాంక్స్. అవును నేనూ అదే ప్రయత్నంలో ఉన్నాను. ప్రాజెక్టు కేసు వివరాలు చదివాను. మొదట మీ ఫైనాన్స్ విభాగంతో నా పని మొదలు పెట్ట దలచుకొన్నాను. అక్కడ తేలిన విషయాలను బట్టి మిగిలిన డిపార్టుమెంటు వాళ్ళని కలుస్తాను,” అంది ఆయషా.

"తప్పకుండా. మీకు ఏదన్నా అడ్డంకులు వస్తే నాకు డైరెక్ట్ గా కాల్ చేయండి," అంటూ తన మొబైల్ నంబర్ ఇచ్చాడు సీ.ఈ.ఓ.

అడ్డంకులు వస్తే తన ఆఫీస్ నంబర్ ఇవ్వాలి గాని, ఒకే సారి మొబైల్ నెంబర్ ఇవ్వడం ఆయషా కు ఆశ్చర్యమేసింది. అది పసి కట్టినట్లు "మీకు అరసు ఎలా తెలుసు. గత వారం ఇన్సైడర్ ట్రేడింగ్ సమస్యల గురించి మాట్లాడుతుంటే, మీ కంపెనీ జెన్ జీరో ఇంక్ ప్రసక్తి వచ్చింది. అరసు మీ కంపెనీ అధినేత లక్ష్మి , నువ్వు తెలుసని చెప్పాడు."

"అరసు తో కలిసి చదివాను. మంచి స్నేహితుడు," అంది ఆయషా. ఆ సీ.ఈ.ఓ తో మీటింగ్ ముగిసిన తరువాత, ఆయషాకు మరో ఫ్లోర్ లో ఉన్న ఫైనాన్స్ విభాగానికి దారి చూపెట్టింది, ఆ సీ.ఈ. ఓ ఆఫీసులో పనిచేస్తున్న ఒకావిడ.

ఫైనాన్స్ విభాగం అధికారి రామ సామి ఆయషాను సాదరంగా ఆహ్వానించి," ఆయషా మీకు కంప్యూటర్ లో మా ఫైనాన్స్ వివరాలు చూడ డానికి అన్నీ ఏర్పాట్లు కల్పించాము. మీరు కంపెనీలో మిగతా వారినెవ్వరి నైన కలవాలన్న, లేక మీకు ఏదైనా వేరే అవసరం కలిగినా రతి తో మాట్లాడండి. మీరు ఇక్కడున్నంత వరకు రతి మీ వెంటనే ఉంటుంది. సహాయ పడుతుంది," అంటూ, రతి ని పిలిపించి ఆయషాకు పరిచయం చేశాడు.

రతి, ఆయషా, రామ సామి గది నుండి బయట పడిన తరువాత "హలో ఆయషా, మీ రూం ఇక్కడే ఉంది. నేను చూపెడతాను. అమెరికా నుంచి ఎవరో ఎక్పర్ట్ మా అకౌంట్ల తనిఖీ లకు వస్తున్నారంటే మీ లా ఉంటారనుకోలేదు. మీరు నాకొక సర్ప్రైజ్. ఇంత చిన్న వయస్సులోనే, ఇలాంటి ప్రోజెక్ట్ లపై పని చేస్తున్న మిమ్మల్ని చూస్తే ముచ్చట , సంతోషం వేస్తుంది," నవ్వింది రతి. ఫైనాన్స్ విభాగంలో రతి వైస్ ప్రెసిడెంట్. వయస్సు దాదాపు నలభై, యాభై మధ్య ఉండవచ్చు.

"మా కంపెనీ జెన్ జీరో ఇంక్ స్టార్ట్ అప్ కంపనీ. ఇటీవలే మా బాస్ లక్ష్మి మొదలెట్టింది. కాబట్టి మా కంపెనీలో పని చేసే వారందరూ నాలా చిన్న వారే," నవ్వేసింది ఆయషా.

ఇక ఆ రోజు, ఆయషా ఫైనాన్స్ విభాగం వివరాలన్నీ చూసింది. పని ఎవరి నుండి ఎక్కడ పోతుంది అని వర్క్ ఫ్లో లు విశ్లేషించింది. ఫైనాన్స్ విభాగంలో ఉన్న కీలక అధికారులతో ఇంటర్వ్యూ లు చేసింది, రతితో సహా. ఎక్కడా చిన్న క్లూ కూడా దొరకలేదు.

లక్షి తో మాట్లాడి ఆ రోజు చేసిన పని చెప్పింది. అంతా వరకు తాము వెదుకుతున్న ఆధారాలు ఏవీ దొరకలేదంది. లక్షి ఆయషాను మరో సారి ఫైనాన్స్ విభాగంలోని వారెవరూ కంపెనీ వివరాలు లీక్ చేయటం లేదని ధ్రువ పరచుకోమంది. “కీప్ యువర్ ఐస్, ఇయర్స్ అండ్ మైండ్ ఓపెన్. తప్పకుండా నీవు ఎదురుచూస్తున్న బ్రేక్ దొరుకుతుంది,” అంటూ ఉత్సాహ పరిచింది.

అరసు తనే ఆయషా కు ఫోన్ చేసి డిన్నర్ కి పిలిచాడు. “అమ్మ, అన్న ఇంట్లో వేచి వుంటారు. ఈ వీకెండ్ కలుద్దా” మని చెప్పింది ఆయషా. అరసు ను మనస్సులో ఇష్ట పడుతున్నా, ఎందుకు దూరంగా ఉంచుతుంది. ఆ ప్రశ్న కు ఆయషా కు జవాబు దొరక లేదు.

“నాన్న నిన్ను ఒక సారి కలవాలన్నారు. ఎప్పుడు వీలౌతుందో చెప్పు,” అడిగాడు అరసు.

“ఈ శుక్రవారం, మనం డిన్నర్ కు పోయే ముందు, కలిసి వెళ్దాము లే,” అంది ఆయషా.

Post your comments